పీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు


మహేష్‌కుమార్ గౌడ్‌ను సన్మానిం చిన పీసీసీ నేత నరేందర్

శంషాబాద్: పీసీసీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌ను మంగళ వారం పీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్ కలిసి సత్కరిం చారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడు తూ.. బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ఎప్పుడూ కట్టుబడే ఉం టుందని అన్నారు.

వరద బాధితులను ఆదుకుందాం..


వరద బాధితులను ఆదుకోవాలని ప్రచారం చేస్తున్న అనిల్‌కుమార్ తదితరులు

మణికొండ: రెండు తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు, వరద లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకునేందుకు తమ వంతు సహాయం అందించాలని తెలుగు చిత్ర పరిశ్రమ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వల్లభనేని అనిల్ కుమార్ కోరారు. మంగళవారం పలు సినిమా షూటింగ్‌ల వద్దకు వెళ్లి సినిమా పరిశ్రమలోనే 24 క్రాఫ్ట్ వర్గాలను కలిసి తమ వంతు సహకారం అందించాలని కోరామన్నారు. దీంతో వారి నుంచి మంచి స్పందన వచ్చిందని, ప్రతి క్రాఫ్ట్ వారు తమకు తోచిన విధంగా సహాయాన్ని అందిస్తామని తెలిపారన్నారు. అలా సేక రించిన విరాళాలను రెండు రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, చం ద్రబాబు నాయుడుకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యవర్గ నాయకులతో పాటు పలు క్రాఫ్ట్‌ల నాయ కులు పాల్గొన్నారు.

లెగసీ యూత్ ఆధ్వర్యంలో గణపతికి పూజలు



అత్తాపూర్: చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అత్తాపూ ర్‌లో గణపతుల మం డపాల్లో ఘనంగా పూజలు కొనసాగుతు న్నాయి. హైదర్‌గూడలోని ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమకు గుమ్మకొండ హనుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లెగసీయూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు వినాయకుడిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఆంజనేయులు, కరుణాకర్, మల్లయ్య, అరుణ్, గణేష్, నాగరాజు, అంజయ్య, అనిల్ తదితరులున్నారు.

శానిటేషన్ పనుల పరిశీలన

బండ్లగూడ: కార్పొరేషన్ పరిధిలోని టీజీపీఏ నుంచి కాళీమందిర్ వరకు స్వీపింగ్ పనులను మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర పరిశీలించారు. మెయిన్ రోడ్లపై ఎలాం టి మట్టి లేకుండా చూడాలని, పారిశుద్ధ్య కార్మికులు తమ విధు లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు రామాంజులు, వెంకటేష్, సురేష్, రాము, శ్రీనివాస్, స్వీపర్లు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్ల పూజలు



రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ పోలీ స్‌స్టేషన్ ఆవరణలో గణేష్ మండపాన్ని ఏర్పాటు చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మట్టి వినాయకున్ని ప్రతిష్ఠించారు. ప్రతిరోజు మహిళా కానిస్టేబుల్‌లతో పాటు ఉన్నతాధికారులు, కానిస్టే బుళ్లు పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఎల్లప్పుడూ విధుల్లో బిజీగా ఉండే మహిళా కానిస్టేబుళ్లు అంతా ఒకేసారి మండపం వద్ద చేరుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తమ విధుల్లో పాల్గొంటున్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి


మణికొండ మున్సిపాలిటీ నెక్నాంపూర్ నిమజ్జన సాగర్‌ను సిద్ధం చేసిన అధికారులు


కోకాపేట చెరువు వద్ద కొనసాగుతున్న నిమజ్జనాలు

మణికొండ: వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అపార్ట్‌మెంట్‌లు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఆలయాలలో ఏర్పాటు చేసిన గణేష విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు చెరు వుల వద్ద, నిమజ్జన సాగర్‌ల వద్ద మున్సిపాలి టీలు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి సంవత్సరం మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరి ధిలోని పెద్ద వినాయకులు 11 రోజులు, 9 రోజుల తరువాత హుస్సేన్‌సాగర్‌కు నిమజ్జనా నికి తరలివెళ్లేవి. ఈ సంవత్సరం అందులో వినా యక నిమజ్జనాలు చేయవద్దని హై కోర్టు ఆదేశిం చటంతో ఇప్పటి వరకు అక్కడ ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. మిగతా వినాయకులు 5, 9, 11 రోజుల పాటు పూజలందుకునే చిన్న వినాయక ప్రతిమలను నెక్నాంపూర్, కోకాపేట చెరువులో ప్రతి సంవత్సరం నిమజ్జనం చేస్తు న్నారు. బుధవారం నుంచి ఎక్కువ మొత్తంలో నిమజ్జనానికి తరలివస్తాయని రెండు చెరువుల వద్ద క్రేన్లు, సిబ్బందిని ఏర్పాటు చేశారు. చెరు వుల్లో ఎలాంటి పూజా సామాగ్రి వేయకుండా కేవలం వినాయక ప్రతిమలను మాత్రమే వేసేలా ఏర్పాట్లు చేశారు. నెక్నాంపూర్ వినా యక నిమజ్జన సాగర్‌లో గత సంవత్సరం మురికి నీటిని తొలగించి మంచి నీటిని నింపి నిమజ్జనం చేయించగా ఈ సంవత్సరం మురికి నీటిలోనే చేసేలా ఏర్పాట్లు చేయటం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిబంధనలు పాటించని ఆటోలు సీజ్

రాజేంద్రనగర్: దుర్గానగర్ చౌరస్తాలో మంగళ వారం ఆటో తనిఖీల స్పెషల్ డ్రైవ్‌ను ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ నిర్వహించారు. ఈ తనిఖీలలో 15 మంది ఆటో డ్రైవర్లు లైసెన్స్ లేకుండా ప్యాసెంజర్ ఆటోలు నడుపుతున్న వాహనాలను సీజ్ చేశారు. ఇన్‌స్పెక్టర్ సూచనల మేరకు కొంత మంది ఆటో డ్రైవర్లు లర్నింగ్ లైసెన్స్‌లతో పాటు ఇతర డాక్యుమెం ట్స్ అప్‌లైచేసుకొని తీసుకున్నారు. అనంతరం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడు తూ.. నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపితే సహించేది లేదని హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ఆటో డ్రైవర్లు లైసెన్స్‌తో పాటు వాహన డాక్యుమెంట్స్ తప్పని సరిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ. రాజేందర్, ఏఎస్ఐ. రవీందర్‌రెడ్డి, కానిస్టేబుల్ సురేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



వినాయకుడికి బీజేపీ నేతల పూజలు


వినాయకుడిని దర్శించుకున్న బీజేపీ నేతలు

శంషాబాద్: పట్టణంలోని వివేకానంద కాల నీలో హిందు వికాస్ గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన ప్రకృతి వరసిద్ధి వినాయకుడిని బీజేపీ నేతలు దర్శించుకుని పూజలు నిర్వహిం చారు. దశాబ్దకాలంగా మట్టిగణపయ్యకు పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తున్న హిందు వికాస్ గణేష్ ఉత్సవ సమితిని మైలార్‌దేవ్‌పల్లి కార్పొ రేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ప్రేమ్‌రాజ్, జిల్లా ఉపాధ్య క్షుడు చింతల నందకిశోర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జంగమదేవుల నృత్యప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో హిందు వికాస్ గణేష్ ఉత్సవ సమతి అధ్యక్షుడు దేవిరెడ్డి రఘు నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వివేకానంద కాలనీలో జంగమదేవుల నృత్యరూప ప్రదర్శన

సరైన సమయానికి రాకుండా ఆరోపణలు చేయడం సరికాదు

బండ్లగూడ: కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజ న్‌లో సోమవారం అభివృద్ధి పనులకు శంకుస్థా పన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌పై 13వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కోరిని అంజలిగణేష్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే సరైన సమయానికి రాకుండా తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదని ఆరోపించారు. స్థానిక కార్పొరేటర్ మాల తీనాగరాజు, రవీందర్‌రెడ్డిలకు సమాచారం అం దించినప్పటికి సమయానికి రాలేదన్నారు. కార్పొ రేటర్లు అసత్య ప్రచారం చేస్తూ ఎమ్మెల్యేపై బురద జల్లే ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇలాంటి వైఖ రిని మార్చుకోవాలని ఆమె మండిపడ్డారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ వై.కుమార్ తదితరులు

శంషాబాద్: రజక సంఘం ఆధ్వర్యంలో పట్ట ణంలోని ఊరచెరువు వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి కౌన్సిలర్ వై. కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఐలమ్మ జీవితం అందరికి ఆదర్శనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్, రజకసంఘం నాయకులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు

రాజేంద్రనగర్: బుద్వేల్ చౌరస్తాలో వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను మంగ ళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీధర్, సాయి మాలిక్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, సాయి సునీల్ తదితరులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించి సేవలను కొనియాడారు.


వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

నీటి సమస్యను పరిష్కరించండి


జలమండలి అధికారులను సత్కరించిన ప్రజాప్రతినిధులు

మణికొండ: మణికొండ జలమండలి డివిజన్ 18కు గతంలో జీఎంగా మహేందర్ నాయక్ పదవీ బాధ్య తలు తీసుకోగా ఇటీవల కొత్తగా డీజీఎంగా మహేష్ రావు, మేనేజర్‌గా రామకృష్ణారెడ్డిలు బదిలీపై వచ్చారు. దీంతో మంగళవారం మణికొండ మున్సి పల్ వైస్ చైర్మన్ కె. నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు కె. రామకృష్ణారెడ్డి, వసంతరావుల ఆధ్వర్యంలో నాయ కులు వారిని కలిసి పదవీ బాధ్యతలు తీసుకున్నం దుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో మంజీరా నీటిని ప్రతి రోజు సరఫరా చేస్తున్నారని, పైపులు పగిలి సమస్య ఏర్ప డినప్పుడు వెంటనే షేక్‌పేట నుంచి కృష్ణానీటిని తీసుకుని సరఫరా చేసే అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. గండిపేట నీటిని ఫిల్టర్ చేసి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయటం కొంత ఉపశమ నంగా ఉన్నా మరిన్ని ఫిల్టర్ బెడ్‌లు ఏర్పాటు చేసి కొన్ని కాలనీలకు సరఫరా చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు బీరప్ప, నాయకులు శ్రీరాములు, శ్రావణ్‌కుమార్, రాజేష్, ఆరీఫ్, శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సన్మానం

శంషాబాద్: సరూర్‌నగర్ సర్కిల్–3 ఏసీఎస్‌వోగా పనిచేసిన బాలసరోజ ఇటీవల సంగారెడ్డికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ రేషన్ డీలర్లు సోమవారం ఏసీఎస్ఓ ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు. డీలర్ల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిం చారని డీలర్లు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలందిం చే విషయంలో డీలర్లు అధికారులకు సహకరిం చాలని సూచించారు. సన్మాన కార్యక్రమంలో రాజేం ద్రనగర్, శేరిలింగంపల్లి సర్కిల్ డీలర్లు జావిద్, చం ద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరాములు, చిన్నశివ, యాద య్యగౌడ్, మల్లికార్జున్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఏసీఎస్‌వోకు సన్మానం చేసిన వీడ్కోలు పలికిన రేషన్ డీలర్లు

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

మైలార్‌దేవ్‌పల్లి: శివాజీ చౌక్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరిం చుకొని ఆమె చిత్రపటానికి లక్ష్మిగూడ రజక సంఘం సభ్యులు నివాళులర్పిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. లక్ష్మిగూడ రజకులకు దోబీఘాట్ నిర్మించి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చిన నాయకులు పూర్తిగా మరిచి పోయారని అన్నారు. రజకుల సమ స్యలను పట్టించుకునే నాధుడే కరువ య్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రజకు లను చిన్న చూపు చూడకుండా అంద రితో పాటు న్యాయం చేయాలని డిమాం డ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుం టే పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మహేష్, వేణు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.


చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం సభ్యులు

సాక్షి ఎఫెక్ట్..

బండ్లగూడ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గణేష్ విగ్రహాలను నిర్వహ కులు రోడ్డుపై వదిలి వేయడంతో ఈ నెల 9న సాక్షి దినపత్రికలో 'విగ్ర హాలు రోడ్డుపైనే వదిలేశారు' అనే శీర్షికకు అధికారులు స్పందించారు. కార్పొరేషన్ పరిధిలోని పీరంచెరువు ఫుట్‌పాత్‌పై కొందరు విగ్రహాలను విక్రయాలను కొనసాగించారు. పండుగ అనంతరం మిగిలిన విగ్రహాలను ఫుట్‌పాత్‌పైనే వదిలివేశారు. దీంతో సాక్షి దినపత్రిలో శీర్షిక ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించి రోడ్డుపై వదిలేసిన గణనాధుడి విగ్రహాలను శాని టేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్ సిబ్బందితో విగ్రహాలను తరలించారు.




మణికొండ పంచవటి కాలనీ గణేష్ పూజలో పాల్గొన్న వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి తదితరులు


ఎంప్లాయిస్ కాలనీ పూజలో పాల్గొన్న వైస్ చైర్మన్, కౌన్సిలర్‌లు


నెక్నాంపూర్ వినాయక పూజలో పాల్గొన్న నార్సింగి ఏసీపీ రమణగౌడ్ తదితరులు


మణికొండ నవజ్యోతి యూత్ అన్నదానంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా కొనసాగుతున్న నవరాత్రి పూజలు


నార్సింగి వినాయక పూజలో పాల్గొన్న భక్తులు

మణికొండ: మణికొండ, నార్సింగి మున్సిపాలి టీల పరిధిలోని మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్, నార్సింగి, మంచిరేవుల, గండిపేట, కోకాపేట, ఖానాపూర్, వట్టినాగులపల్లి, గౌలిదొడ్డి, మిర్జాగూడ తదితర గ్రామాలలో వినా యక నవరాత్రి ఉత్సవాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. ఉదయం, సాయంత్రం నిర్వ హించే ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమా లలో సామూహికంగా పాల్గొని తిలికిస్తున్నారు. ఇప్పటికే మూడు రోజుల పూజలు పూర్తి కావటం తో పలు అపార్ట్‌మెంట్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, గృహాలలో ఏర్పాటు చేసిన వినాయకు లను నిమజ్జనాలకు తరలిస్తున్నారు. బుధవారం సాయంత్రం ఎక్కువ మొత్తంలో వినాయకులను నిమజ్జనాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా పూజలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమా లలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు, అసోసియేషన్‌ల నాయకులు, భక్తులు పాల్గొంటున్నారు.


మణికొండ నవజ్యోతి యూత్ గణపతి పూజలో పాల్గొన్న గ్రామస్తులు

భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలి


ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి


మైలార్‌దేవ్‌పల్లి: నియోజకవర్గం, డివిజన్‌లలోని వివిధ మండపాలలో గణనాథుడి పూజలలో మంగ ళవారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొ న్నారు. శివపార్వతుల రూపాలలో కళాకారులు భక్తులను అలరించారు. మండప నిర్వాహకులు కార్పొరేటర్‌ను శాలువాతో సన్మానించారు. అనం తరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. గణనాథుడి మం డప నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిం చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణాల పనులను పూర్తి చేయాలి

అత్తాపూర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో మంగళవారం ఉదయం 6 గంటలకు పారిశుద్ధ్య నివారణ పనులను డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రవికుమార్ పర్యవేక్షించారు. అత్తాపూర్, హైదర్‌గూడ ప్రాంతాల్లో పర్యటించారు. హైద ర్‌గూడ 16సెటర్ల ఉప్పరపల్లి కోర్టు మార్గం వెళ్లే ప్రధాన రహదారి వారం రోజుల క్రితమే నిర్మాణం పూర్తి కావాల్సి ఉందని, నిరంతర వర్షాల కారణంగా అంతరాయం ఏర్పడిందన్నారు. రోడ్లు మార్గాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశం చడం జరిగిందన్నారు. నాణ్యత లోపిస్తే కాంట్రాక్ట ర్లను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు.


మణికొండ పంచవటి కాలనీలోని వినాయక పూజలో పాల్గొన్న భక్తులు


అలకాపూర్‌లో వినాయక పూజలో భక్తులు


గాయత్రీనగర్ కాలనీలో..


బండ్లగూడలో వినాయకుడికి పూజలు


అలకాపూర్ టౌన్‌షిప్‌లో నృత్యం చేస్తున్న బాలికలు